# ఇశ్రాయేలు యాజకుల బాధ్యత

దేవుడు మోషేతో చేసిన ఒప్పందం ప్రకారం ఇశ్రాయేలీయులందరూ దేవుణ్ణి సేవించాలి (నిర్గమ 19:5,6). వీరు దేవుని పవిత్ర ప్రజ. ఇశ్రాయేలీయులందరి తరపున దేవుని యెదుట నిలబడటానికి మోషే ధర్మశాస్త్రం కొందరిని యాజకులుగా ప్రత్యేకపరచింది.ఈ యాజకులు లేవి గోత్రానికి చెందిన వారై వుండాలి. లేవి గోత్రికులు కానివారు యాజకవిధులను చేపట్టకూడదు.

ఇశ్రాయేలులోని యాజకత్వం మూడంచెలుగా వుండేది.

మోషే అన్న అహరోను సంతతికి చెందనివారు (వీరే లేవీయులు) యాజకులందరిల దిగువ స్థాయికి చెందినవారు (సంఖ్యా 3:5-13 చూడండి). వీరు యాజకులకు సహాయకులుగా ఉంటూ ప్రత్యక్షపు గుడారంలోని పవిత్ర ఉపకరణాలను (తర్వాతి కాలంలో దేవాలయంలోని ఉపకరణాలు) జాగ్రత్త చేసేవారు.

లేవి గోత్రంలోని అహరోను సంతతికి చెందిన యాజకులు. లేవీయులను యాజకులను ఇరవైనాలుగు తరగతులుగా విభజించారు.తమ తమ వంతు ప్రకారం ప్రతి తరగతి వారు దేవాలయంలో ఏడు దినాల పాటు యాజకవిధులు నిర్వర్తించేవారు. ఈ ఇరవైనాలుగు తరగతులతో బాటుగా ప్రత్యేకించి ఒక యాజకుడు సంవత్సరంలో రెండు లేక మూడు వారాల దేవాలయంలో ప్రత్యేక సందర్భాల్లో యాజకవిధులు నిర్వహించేవాడు.

మహా విశ్రాంతి దినం నాడు ప్రధానయాజకుడు మాత్రమే దేవాలయంలోని అతిపరిశుద్ధ స్థలంలో ప్రవేశించడానికి అర్హుడు (లేవీయ 16:1-25).

యాజకుల ప్రతిష్టిత వస్త్రాలను ధరించేవారు. ఈ వస్త్రాల గురించి తెలుసుకోడానికి నిర్గమ 28:1-29,31 చూడండి. ప్రధానయాజకుడు ప్రతిష్ఠిత వస్త్రాన్ని పతకాన్ని ధరించేవాడు. ఈ పతకాన్ని బంగారంతోను నారతోను చేసేవారు. ఒక్కొక్క వరుసలో మూడేసి రత్నాలున్న నాలుగు వరుసలు ఈ పతకంలో వుండేవి. ఈ పతకం ఇశ్రాయేలు పండ్రెండు గోత్రాలకు సాదృశ్యం. యాజకత్వపు తొలిరోజుల్లో ఊరీము తుమ్మీముల నుంచుకోడానికి ఈ పతకానికి చిన్న సంచీ కూడ వుండేది. దేవుని వద్ద నుంచి జవాబు పొందడానికి ప్రధానయాజకుడు ఊరీము తుమ్మీముల నుపయోగించేవాడు. (నిర్గమ 28:30). బహుశా, చెరకాలం అనంతరం ఊరీము తుమ్మీముల వాడకం ఆగిపోయి వుండవచ్చు. ప్రధాన యాజకుని వస్త్రధారణలో మరో విశేషం తలపాగా, ఈ తలపాగాపై బంగారంతో యెహోవా పరిశుద్ధుడు అనే మాటలు వుండేవి (నిర్గమ 28:36: 39:30).

బబులోను చెర అనంతరం యూదుల స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత యూదుల్లో రాజును గానీ స్వంత ప్రభుత్వాన్ని గానీ పారసీకులు అనుమతించలేదు. రాజుగాని ప్రభుత్వం గాని లేని నేపథ్యంలో ఇశ్రాయేలీయులకు ప్రధాన యాజకుడు మరీ ముఖ్యుడయ్యాడు. యేసుకు ముందు, యేసు కాలంలోనూ దేవాలయానికి యూదులకు ప్రధానయాజకుడే పెద్దగా వ్యవహరించేవారు.